# గతాన్ని అధ్యయనం చేయడం

## పూర్వ చారిత్రక యుగం

1. ఆదిమానవులు సుమారు ఎన్ని సంవత్సరాల క్రితం నివసించినట్లు ఆధారాల ద్వారా తెలుస్తోంది?

జ. 5 లక్షల సంవత్సరాలు

2. ప్రాచీన శిలాయగ (పాతరాతి యుగం) కాలం?

జ. క్రీ.పూ 2,50,000–క్రీ.పూ 10,000

3. ప్రాచీన శిలాయుగాన్ని ఆంగ్ల భాషలో ఏమని పిలుస్తారు?

జ. పాలిమోలిథిన్ యుగం

4. పాతరాతియుగం నాటి పనిముట్లు భారతదేశంలో ఎక్కడ లభించాయి?

జ. సోన్ నదీలోయ ప్రాంతం

5. ప్రజలు ఏయుగంలో జంతువులను వేటాడేందుకు మొరటైన రాతి పనిముట్లను వాడేవారు?

జ. ప్రాచీన శిలాయుగం

6. మధ్య రాతియుగ కాలం?

జ. క్రీ.పూ 10,000–క్రీ.పూ 6,000

7. ఏ యుగంలో మనిషి నిప్పును కనుగొన్నాడు?

జ. మధ్యశిలాయుగం

8. మొనదేలిన శిలాపరికరాలను ఉపయోగించిన మానవుడు ఏ కాలం వాడు?

జ. మధ్యరాతియుగం

9. మానవులు ఏ యుగంలో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని వ్యవసాయం చేయడం ప్రారంభించారు?

జ. మధ్యరాతియుగం

SAKSHI

10. క్రీ.పూ. 6,000 నుంచి క్రీ.పూ 1000 సంవత్సరాల మధ్య కాలాన్ని ఏమని పిలుస్తారు?
జ. నవీన శిలాయుగం

11. నవీన శిలాయుగంలో చెప్పుకోదగ్గ మానవ ఆవిష్కరణ?
జ. కుమ్మరి చక్రం

12. కొత్తరాతి యుగంలోని ప్రజలు ఏయే దేశాలతో వ్యాపారం చేసేవారు?
జ. బాబిలోనియా, ఈజిప్టు, గ్రీకు

13. భారతదేశ నవీన శిలాయుగంలో మానవుడు నివసించిన ప్రదేశాలు?
జ. బ్రహ్మగిరి, సింగనకల్లు, టెక్కలికోట, మస్కిఉట్నూరు

14. ఏయుగంలోని మానవులు ఆభరణాలు ధరించడం ప్రారంభించారు?
జ. నవీన శిలాయుగం

15. లోహయుగం ఎప్పుడు ప్రారంభమైంది?
జ. క్రీ.పూ 5,000

16. మానవుడు మొదటిగా ఉపయోగించిన లోహం?
జ. రాగి

17. భారతదేశంలో తొలిసారి లోహాన్ని వాడిన వారు?
జ. ద్రావిడులు

18. లిపి ఏర్పడడానికి పూర్వం ఉన్న మానవ చరిత్రను చెప్పే యుగం?
జ. చారిత్రక పూర్వయుగం

19. చరిత్ర పూర్వయుగానికి మరో పేరు?
జ. శిలాయుగం

20. దేన్ని ఆధారంగా చేసుకుని చరిత్ర పూర్వయుగాన్ని శిలాయుగం అని పిలుస్తారు?

జ. మానవుడు వాడిన రాతి పనిముట్లు

21. పచ్చి మాంసం తినే ప్రజలు ఏ యుగంలో నివసించే వారు?

జ. పాతరాతియుగం

22. మానవులు ఏ యుగంలో జంతువులను మచ్చిక చేసుకోవడం ప్రారంభించారు?

జ. మధ్య శిలాయుగం

23. ఏ యుగంలో లిఖిత పూర్వక ఆధారాలు లభించాయి?

జ. చారిత్రక యుగం

24. చారిత్రక యుగాన్ని ఎలా విభజించారు?

జ. ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాలు

25. పూర్వ చారిత్రక యుగాన్ని తెలుసుకునేందుకు తోడ్పడుతున్న శాస్త్రాలు?

జ. పూరావస్తు, మానవ శాస్త్రాలు

26. పురావస్తు తవ్వకాలను ఎలా పిలుస్తారు?

జ. ఉత్ఖాతనం

27. హరప్పా, మొహంజొదారో తవ్వకాలను ఆధ్యయనం చేసిన వారు?

జ. జాన్ మార్షల్

28. సింధు నాగరికతకు సమకాలీనమైన నాగరికతలు?

జ. ఈజిప్టు, మెసపుటోమియా

29. నాగార్జునకొండ ప్రాంతంలోని ఉత్ఖాతనములు ఏ శతాబ్దానికి చెందినవి?

జ. క్రీ.శ. 3

SAKSHI

30. నాగార్జున కొండ ప్రాంతంలో ఏ రాజుల కాలంనాటి నాగరికత విలసిల్లింది?

జ. ఇక్ష్వాకులు

31. పూర్వకాలంలోని పనిముట్లను 'ప్రాచీన కాలంనాటి మునుషులు'గా అభివర్ణించినవారు?

జ. మార్టిమర్ వీలర్

32. భూమిపై మొట్ట మొదటిగా ఉద్భవించిన ప్రాణి?

జ. లార్వా

33. లార్వా తర్వాత భూమిపై ఆవిర్భవించిన ప్రాణి?

జ. ఫ్లాజిల్లెట్ (తర్వాత మానవుడు)

34. ఆధునిక మానవునికి సమీప పూర్వులు?

జ. హోమోసెఫియన్స్

35. హోమోసెఫియన్స్‌కు మరోపేరు?

జ. క్రోమాగ్నన్లు

36. మానవ జీవిత పరిణామ దశలు?

జ. ఆస్ట్రోఫిథికస్, రామాఫిథికస్, హోమో ఎరక్టస్, నియాండర్తల్, హోమోసెఫియన్స్

37. మానవ నాగరికత పరిణామ క్రమం ఏయుగంతో ప్రారంభమైంది?

జ. రాతియుగం

38. ఏ యుగానికి చెందిన మానవులు దేశ దిమ్మరులుగా సంచార జీవనం చేసేవారు?

జ. పాతరాతియుగం

39. పాత రాతియుగ మానవుని ప్రధాన కర్తవ్యం?

జ. ఆహార సేకరణ

40. మనిషికి విచక్షణ పెరిగి, సామాజిక సంబంధాలు ఏర్పరచుకున్న యుగం?

జ. మధ్య శిలాయుగం

41. ఏ యుగంలో 'వస్తుమార్పిడి పద్ధతి' వ్యాపార వాణిజ్యాలకు మార్గదర్శకమైంది?

జ. కొత్తరాతియుగం

42. ఆధునిక శాస్త్రవిజ్ఞానాల ఆరంభం ఏకాలంలో జరిగింది?

జ. కొత్తరాతియుగం

43. పూర్వ చారిత్రక యుగంలో దేవతలకు, మానవులకు మధ్యవర్తులుగా వ్యవహరించిన వారు?

జ. పూజారులు

44. రసాయన శాస్త్ర అధ్యయనానికి ఆరంభంగా పరిగణించేది?

జ. మట్టికుండలను కాల్చడం

45. చేనేత కళ క్రమంగా ఏశాస్త్ర అభ్యసనానికి పునాది వేసింది?

జ. భౌతికశాస్త్రం

SAKSHI